TGTEL/26/A7716

ఉద్యమ పోరు

UDYAMA PORU

ప్రతి పదం పోరాట కదం

వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 23 | బుధవారం | 07.10.2026 | పేజీలు : 8 | వెల : 3 /- | ఎడిటర్ - బండారి సుమంత్

భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

- ప్రస్తుతం వైస్ చీఫ్‌గా ఉన్న దీక్షిత్‌కు పదోన్నతి
- అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న అమర్ ప్రీత్ సింగ్
- 3,500 గంటలకు పైగా ఫైటర్ జెట్ నడిపిన అనుభవం
- త్రివిధ దళాల సమన్వయం, ఆధునీకీకరణపై దృష్టి

2

కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు..

కొత్త స్టీల్ బ్రిడ్జికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

- కొత్తగా స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం
- ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి సుమారు రూ. 1200 కోట్ల ఆదా
- కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానం శాశ్వతం
- వచ్చే ఏడాదికల్లా కొత్త వంతెన పూర్తి చేస్తామన్న జీహెచ్ఎంసీ

2

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్..

100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

- దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్
- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు
- హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు

2

తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం

»2

భూమికి బదులుగా అభివృద్ధి చేసిన ప్లాట్లు..

- తెలంగాణలో కొత్త ల్యాండ్ పూలింగ్ పాలసీ?

- తెలంగాణలో రాష్ట్రవ్యాప్త ల్యాండ్ పూలింగ్‌కు కొత్త పాలసీ తెచ్చే యోచన
- భూమికి బదులుగా అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాలని ప్లాన్
- మూసీ, హెచ్ఎండీఏ ప్రాజెక్టుల్లో ఇప్పటికే అమలు

2

ఆ 45 ఎకరాల లెక్క తేల్చండి..

- CM రేవంత్ రెడ్డి

- రికార్డుల్లో 388 ఎకరాలు.. క్షేత్రస్థాయిలో 343 ఎకరాలే తేలాల్సిన 45 ఎకరాల లెక్క
- తేలిన భూమి రైతులకు పంపిణీ.. జూన్ 2 నాటికి 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మాణం
- వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు.. మల్లన్న సాగర్ నీటి అక్రమ వినియోగంపై కఠిన చర్యలు

ఉద్యమపోరు, హైదరాబాద్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలో ఆచూకీ లభ్యం కాని 45 ఎకరాల భూముల గుర్తింపు కోసం వెంటనే సమగ్ర సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు; గత నెల 16న శాసనసభలో 22ఏ భూములపై జరిగిన చర్చ నేపథ్యంలో ఆదేశించిన విచారణ పురోగతిపై ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోదీ పెవిలియన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలు మరియు ధరణి విచారణ కమిటీ సభ్యులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించగా, ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో 343 ఎకరాలు మాత్రమే ఉందని, 45 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు తెలపడంతో..

2

బార్ల యజమానులకు నష్టం లేదు.. వినియోగదారులపై స్వల్ప భారం : మంత్రి జూపల్లి

- ప్రివిలేజ్ ఫీజుతో బార్ల యజమానులకు నష్టం లేదన్న మంత్రి జూపల్లి
- వినియోగదారులపై పడేది స్వల్ప భారమేనని స్పష్టీకరణ
- బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం 260 శాతం పెరిగిందని వెల్లడి

»2

దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్..

- దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు
- 140 ఎకరాల్లో అభివృద్ధి పనులకు సీపంసీ స్థాయీ సంఘం ఆమోదం
- చెరువులోకి మురుగునీటిని అరికట్టేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు
- చింతల కుంట చెరువు పునరుద్ధరణకు రూ.21.59 కోట్లు కేటాయింపు

»2

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు

- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్

- సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వద్ద బ్యానర్లు ఏర్పాటు చేశారన్నది ప్రధాన ఆరోపణ
- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

»2

విలేకరులు కావలెను

RNI పర్మిషన్ తో ప్రింటింగ్ చేయబడుతున్న ఉద్యమ పోరు దినపత్రికలో పనిచేయుటకు

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు, డివిజన్ రిపోర్టర్లు, కంటెంట్ రైటర్లు కావలెను..

స్టాఫ్ రిపోర్టర్లు | మండల రిపోర్టర్లు | డివిజన్ రిపోర్టర్లు | కంటెంట్ రైటర్లు

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబరు

833 189 5759

ఎర్రవల్లి భూముల లెక్క తేల్చండి..

మొదటిపేజీ తరువాయి.. పాటు, సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యుల భూములు ఉన్నందున వాటి రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని వెల్లడించారు. ఈ క్రమంలో సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానిక అర్హులైన రైతులకు పంపిణీ చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమ అమరుల కుటుంబాల కోసం అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని వచ్చే జూన్ 2 నాటికి పూర్తిచేసేలా గృహ నిర్మాణ శాఖకు బాధ్యతలు అప్పగించాలని, కొండపాక మండలం వెలికట్ల గ్రామ పరిధిలో అసైన్డ్, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ (YIIRS) తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జలాశయాల నీటిని పొదుపుగా వాడుతూ మల్లన్న సాగర్ జలాలను అనధికారికంగా వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులను స్పష్టంగా ఆదేశించారు.

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు

- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు ప్రదర్శించారన్న అభియోగంపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'MR మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి. అరెస్టుకు ముందు క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుటుంబానికి మెడికవర్ ఆసుపత్రితో ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తాజా అరెస్టు పరిణామాలతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మరింత ముదిరాయి.

దుర్గం చెరువు అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్..

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత దుర్గం చెరువు సమగ్ర అభివృద్ధి, పునరుద్ధరణ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సిద్ధమవుతోంది. సుమారు 140 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రతిపాదనకు సోమవారం జరిగిన సీఎంసీ స్థాయీ సంఘం సమావేశంలో ఆమోదం లభించిందని అధికారులు తెలిపారు. ఈ ఎస్పీవీ ద్వారా చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ప్రత్యేకంగా చేపట్టడంతో పాటు, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధుల సమీకరణ కూడా సులభతరం అవుతుందని భావిస్తున్నారు. దుర్గం చెరువులోకి మురుగునీరు చేరకుండా అరికట్టేందుకు అధికారులు కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే చెరువు చుట్టూ నాలుగు ప్రధాన మురుగునీటి మార్గాలను గుర్తించి, వాటిని అడ్డగించి శుద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించారు. గతంలోనూ దుర్గం చెరువు చుట్టూ వాకింగ్, జాగింగ్ ట్రాక్‌లు, ఇతర ప్రజా సౌకర్యాలు కల్పించారు. తాజా నిర్ణయంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఇదే సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. చింతల కుంట చెరువు పునరుద్ధరణ కోసం రూ.21.59 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో బాక్స్ డ్రెయిన్ పనుల పూర్తికి రూ.5.95 కోట్లు, గజూల రామారం సర్కిల్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ.5.18 కోట్లు కేటాయించారు. మున్సిపల్ సమస్యలకు సాంకేతిక పరిష్కారాల కోసం తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీ-వర్క్స్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)కు కూడా ఆమోదం లభించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్ జి.శ్రీజన, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు డెక్కన్ క్రానికల్ తన కథనంలో వెల్లడించింది.

తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

మొదటిపేజీ తరువాయి..
ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

భూమికి బదులుగా అభివృద్ధి చేసిన ప్లాట్లు..

- తెలంగాణలో కొత్త ల్యాండ్ పూలింగ్ పాలసీ?

మొదటిపేజీ తరువాయి..
భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు భూసేకరణ ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. భూములు తీసుకుని డబ్బులు చెల్లించే విధానానికి బదులుగా.. భూయజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మూసీ ప్రక్షాళన, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలోని కొన్ని ప్రాజెక్టుల్లో ఈ విధానం అమలవుతోంది. అక్కడ మంచి ఫలితాలు వస్తే రాష్ట్రంలోని సాగునీరు, రహదారులు, భవనాలు సహా వివిధ శాఖల ప్రాజెక్టులకు దీనిని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం తెలంగాణ సమగ్ర ప్రాంత అభివృద్ధి, ప్రణాళిక బిల్లు-2026ను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ విధానం అమల్లోకి వస్తే హెచ్ఎండీఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్లు సహా ప్రభుత్వం గుర్తించే ఇతర సంస్థలు ల్యాండ్ పూలింగ్ చేపడతాయి. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, ప్రతిపాదిత బుల్లెట్ రైలు టెర్మినల్ వంటి ప్రాజెక్టులకు వేల ఎకరాలు అవసరం. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూముల అవసరం ఎక్కువగా ఉంది. దీంతో ప్రభుత్వం ఈ విధానంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పథకంలో పట్టా భూముల యజమానులతో పాటు అసైన్డ్ భూములు, సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, కొన్ని ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు కూడా ప్రయోజనం కల్పించనున్నారు. అయితే తిరిగి ఇచ్చే భూమి విస్తీర్ణం, భూమి హక్కు, ప్రాంతాన్ని బట్టి మారుతుంది. ఈ విధానంలో రెండు మార్గాలను ప్రతిపాదించారు. యజమానులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పూలింగ్ కోరితే దాన్ని 'కన్సెంట్ బేస్డ్ ల్యాండ్ పూలింగ్'గా పరిగణిస్తారు. రింగ్ రోడ్లు, పారిశ్రామిక కారిడార్లు, కొత్త పట్టణాల వంటి కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం స్వయంగా చేపట్టే పూలింగ్‌ను 'గైడెడ్ ల్యాండ్ పూలింగ్'గా పేర్కొన్నారు.

బార్ల యజమానులకు నష్టం లేదు..

వినియోగదారులపై స్వల్ప భారం: మంత్రి జూపల్లి

మొదటిపేజీ తరువాయి..
రాష్ట్రంలో కొత్తగా ప్రతిపాదించిన ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్ల యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, వినియోగదారులపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రివిలేజ్ ఫీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మద్యం ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందే తప్ప, వినియోగం పెద్దగా తగ్గదని గత అనుభవాలు చెబుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరం అప్‌గ్రేడ్ అయినందున, ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధంగానే ఇక్కడా బార్ లైసెన్సులను జారీ చేశామని తెలిపారు. ఈ కొత్త రుసుము బార్ యాజమాన్యాలకు నష్టం కలిగించేది కాదని ఆయన పునరుద్ఘాటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం రూ.10,000 కోట్ల నుంచి రూ.36,000 కోట్లకు, అంటే దాదాపు 260 శాతం పెరిగిందని జూపల్లి గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయం ప్రస్తుతం రూ.40,000 కోట్లుగా ఉందని వివరించారు. ప్రభుత్వం చట్ట ప్రకారమే ముందుకు వెళుతోందని, మద్యం ఉత్పత్తికి నీటి కొరత ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

మొదటిపేజీ తరువాయి..
సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా ఏజెంట్లు అరెస్ట్!

మొదటిపేజీ తరువాయి..
హైదరాబాద్‌లోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ గతంలో ప్రతిపాదించిన బహుళ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో సరికొత్తగా డిజైన్ చేసిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో సుమారు రూ. 1,200 కోట్ల ప్రజాధనం ఆదా కానుంది. సవరించిన ప్రణాళిక ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫఖంజా కాలేజీ వరకు ఆరు లేన్ల స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ (స్టీల్ బ్రిడ్జి) నిర్మించనున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం.1 వైపు వెళ్లేందుకు వీలుగా దీనికి ఒక ర్యాంప్‌ను కూడా అనుసంధానిస్తారు. గతంలో ఈ పనులకు సంబంధించి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన 'లెటర్ ఆఫ్ అవార్డు'ను ఉపసంహరించుకుని, కొత్త డిజైన్ బాధ్యతలను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించారు. భూసేకరణ వ్యయం తగ్గడం వల రూ. 800 కోట్లు, నిర్మాణ ఖర్చు తగ్గడం వల్ల మరో రూ. 400 కోట్లు కలిపి మొత్తం రూ. 1200 కోట్లు ఆదా అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, కేబీఆర్ పార్క్ చుట్టూ గతంలో తలపెట్టిన హెచ్-సిటీ పనులను రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వన్-వే విధానం సత్ఫలితాలను ఇస్తుండటంతో దానినే శాశ్వతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం ఆదా అవుతుందని, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు లేన్ల స్టీల్ బ్రిడ్జిని నిర్మించి, వచ్చే ఏడాది నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

మొదటిపేజీ తరువాయి..
భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు. నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు. వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే
నిరవధిక సమ్మె

- ఆశాలకు ఫిక్స్డ్ వేతనంగా 18 వేల రూపాయలు ఇవ్వాలి
- ANC టార్గెట్ల పేరుతో ఆశలను వేధింపులకు గురి చేయొద్దు
- BRTU వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 06 : ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో హామీ నెలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం వెంటనే ఇవ్వాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు డిమాండ్ చేశారు ఈరోజు ఆశ డే సందర్భంగా పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లను విజిట్ చేసి వారితో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆశా వర్కర్ కు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేటికీ వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న ఒక్క హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే పిఆర్సిలోకి ఆశా వర్కర్లను తీసుకువస్తే ఈ ప్రభుత్వం ఇప్పటికి పిఆర్సి ప్రకటించకపోగా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను దసరాకు ఇస్తామని ప్రకటించింది. మరి డిఏలు లేని ఆశా వర్కర్లకు స్కీం వర్కర్లకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనం ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనుకడుగు వేయరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆశాలతో జాబు చాట్ లో లేని పారితోషకం వర్తించని పనులను అనేకం చేపిస్తున్నారని ఆశాలతో సబ్ సెంటర్ డ్యూటీ చేయాలని కొద్ది మంది మెడికల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకురాలు సుజాత ,రమ, రజిత, రమ్య ,జ్యోతి ,కవిత, జ్యోత్స్న ,సృజన పాల్గొన్నారు

వెంకట్ రామ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఉద్యమపోరు, నెక్కొండ, అక్టోబర్ 06 : నెక్కొండ మండలం రెడ్లవాడ సొసైటీ డైరెక్టర్ బాధవత్ వెంకట్ రామ్ గారు రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని పరామర్శించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి గారు వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ నర్సంపేట కోర్టు అదనపు న్యాయవాది బండి శివకుమార్ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డిమార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి దూదిమెట్ల కొమురయ్య పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య

గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్ల శివకుమార్ బొల్లెబోయిన సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నిబద్ధత గల ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే
'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్' ప్రధాన లక్ష్యం

ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 06 : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా ప్రమాణాల పెంపునకు నిబద్ధతతో కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, ప్రోత్సహించడమే లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్–2026 ప్రధాన లక్ష్యమని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, శోభారాణిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీని యర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాదని విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, ఆత్మవిశ్వాసం, సామా జిక బాధ్యతలను పెంపొందిస్తూ వారి జీవితాలకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ మాట్లా డుతూ తరగతి గదిలో నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థుల కోసం నిస్వార్థంగా శ్రమించే ఉపాధ్యాయుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ ఉద్దేశంతోనే లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, విశిష్టంగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయుల్లో మరింత స్ఫూర్తిని నింపడమే కాకుండా, ఇతర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్–2026కు ఎంపికైన సత్యనారాయణ, నర్సయ్య, రాజేంద్ర ప్రసాద్, స్రవంతి, నర్సింహాచారి, సుదర్శనం, సుధాకర్, స్వాతి, ప్రతిభ, సమత, స్వప్న, కిరణ్, స్వామి, శంకర్ బాబులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేసే మరెందరో ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించే కార్యక్రమాలను కొనసాగిస్తామని లీడ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కిరణ్, శ్రీధర్, రాజ్ కుమార్ మరియు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి అండగా
డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తోజిపేట గ్రామానికి చెందిన పొల్లపెల్లి దిలీప్‌ను పరామర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉద్యమపోరు, హైదరాబాద్, అక్టోబర్ 06 : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తోజిపేట గ్రామానికి చెందిన దిలీప్‌ను బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. దిలీప్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని చికిత్సలను అందించాలని ఆసుపత్రి వైద్యులను ప్రత్యేకంగా కోరారు. డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తికి ఆసుపత్రి వైద్యులు వెంటనే స్పందించి, పొల్లపెల్లి దిలీప్‌కు అవసరమైన తదుపరి చికిత్సలను అందిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించారు. దిలీప్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, శివ, కుమారస్వామి, క్రాంతి కుమార్, గోస్కుల సందీప్, తాబేటీ వంశీ, తేజ, తరుణ్ సాయి తదిదరులు పాల్గొన్నారు

డొంకేశ్వర్ మండలంలో జ్ఞానేష్ కుమార్ దిష్టి బొమ్మ దహనం

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 06 : జాతీయ ఇండియా కూటమి,నిజామాబాద్ జిల్లా డిసిసి,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో డొంకేశ్వర్ మండల కేంద్రంలో డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల బాపురావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేసి అంబేద్కర్ చౌరస్తాలో డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ కమిటీ,మిత్ర పక్షాలు కలిసి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఉపాధ్యక్షులు,డొంకేశ్వర్ మండల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,గ్రామ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,బ్లాక్ అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రోడ్డుపై ప్రయాణం పైల్వాన్ చెరువు రోడ్డు దుస్థితి

- అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి



ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 6 : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి లోని పైల్వాన్ చెరువు పైన ఉన్న ప్రధాన రహదారి దుసితి దారుణంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో నడిరోడ్డుపైనే భారీగా పగుళ్లు ఏర్పడి రహదారి పలుచోట్ల విరిగిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.రోడ్డు మధ్యలో నిలువుగా, అడ్డంగా భారీ పగుళ్లు ఏర్పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించే సమయంలో టైర్లు ఈ పగుళ్లలో ఇరుక్కుపోయి వాహనాలు అదుపుతప్పి ప్రమాదం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో రోడ్డుపై ఏర్పడిన పగుళ్లు వాహనదారులకు కనిపించక చిన్నా పెద్దా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గం గుండా ప్రతిరోజూ అనేక గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండగా, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇదే రహదారిపై ప్రయాణించాల్సి వస్తోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన పైల్వాన్ చెరువు రోడ్డును పరిశీలించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఆర్థిక భరోసా

ఉద్యమపోరు, శంషాబాద్, అక్టోబర్ 06 : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన నహేదా బేగం కుటుంబానికి వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లక్షల విలువైన ఎల్‌ఓసీ మంజూరైంది. అత్యవసర వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ తీసుకున్నారు. సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన నహేదా బేగం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు అధికంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.2,50,000 ఎల్‌ఓసీ మంజూరుకు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు మంజూరైన సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కోటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు దండు ఇస్తారి, రమేష్, ఉప సర్పంచ్ దండు శివకుమార్, సిద్దిక్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హరని లేడీస్ ఎంపోరియం. ఎంబ్రాయిడింగ్ షాప్ ప్రారంభోత్సవం

- నిర్వాహకులు పున్నం పూజ రాము
- ఎస్ బి ఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యాదగిరిరెడ్డి
- వెదిరె వెంకటరమణ రెడ్డిని శాలువతో సన్మానించారు.

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6 : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో స్వయం ఉపాధి సొంతంగా వ్యాపారం చేసుకోవాలి అని దృఢ సంకల్పంతో లేడీస్ ఎంపోరియం ఎంబ్రాయిడింగ్ షాప్ ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు పున్నం పూజ రాము,హరని లేడీస్ ఎంపోరియం ఎంబ్రాయిడింగ్ షాప్‌ను ప్రారంభోత్సవం చేసిన ఎస్ బి ఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యాదగిరి రెడ్డి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వెదిరె వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ,పున్నం పూజ రాము వ్యాపారపరంగా ఇంకా పైకి ఎదిగి పదిమం దికి జీవనోపాధి కల్పించేలా వ్యాపారం చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు మహమ్మద్ సద్దాం మహమ్మద్ ఖాజాపాషా మాధగోని మౌనిక పూజ రాము కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హైతాబాద్ వీడీసీ కమిటీకి నూతన కార్యవర్గం

- గ్రామాభివృద్ధే లక్ష్యంగా పెద్దల బృందం ఎంపిక

ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 6: గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామంలో ఐక్యతను పెంపొందించ డమే లక్ష్యంగా షాబాద్ మండలం హైతాబాద్ వీడీసీ (Village Development Committee) కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో నూతన బాధ్యతలను ప్రకటించారు.అధ్యక్షుడిగా పెద్దజంగని రాఘవేందర్ , ఉపాధ్యక్షుడిగా తెరువటి ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శిగా కావలి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా కావలి సురేష్ ట్రెజరీగా గౌస్ లు ఎంపికయ్యారు.గ్రామంలో నెలకొనే సమస్యలను సమిష్టిగా పరిష్కరించడంతో పాటు ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ప్రజల అవసరాలు, గ్రామ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు."గ్రామ ఐక్యతే బలం.. గ్రామాభివృద్ధే లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు బుల్డోజర్ సమాధానం......

- అనుమతులు లేకుంటే కూల్చివేతలే.. అదనపు అంతస్తులపై ఉక్కుపాదం.......
- మౌలాలి డీసీ బాలకృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు నేతృత్వంలో దూకుడుగా చర్యలు......

ఉద్యమపోరు, నేరేడ్ మెట్, అక్టోబర్ 6 : మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కుతూ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టే వారికి ఇక కూల్చివేతలే గతి అని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. అనుమతించిన నిర్మాణ ప్రణాళికను పక్కనపెట్టి అదనపు అంతస్తులు నిర్మించినా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.మౌలాలి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ప్రసాద్ నాయకత్వంలో, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు నేతృత్వంలో అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. మౌలాలి సర్కిల్-4 పరిధిలోని సింహాద్రి నగర్‌లో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు.అదేవిధంగా మల్కాజిగిరి సర్కిల్-5 పరిధిలోని ప్రశాంత్ నగర్, పి.వి.ఎన్. కాలనీలో అనుమతించిన ప్రణాళికకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులపై అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులను కూల్చివేసి, నిర్మాణ పనులను నిలిపివేశారు.

అక్రమ నిర్మాణదారులకు డీసీ బాలకృష్ణ ప్రసాద్ హెచ్చరిక

ఈ సందర్భంగా మౌలాలి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, "మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ముందస్తు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన ప్రణాళికకు భిన్నంగా అదనపు అంతస్తులు నిర్మించడం చట్టవిరుద్ధం. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు. అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి చూసే ప్రసక్తే లేదు.. నిర్మాణం ఏ దశలో ఉన్నా గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం" అని ఘాటుగా హెచ్చరించారు."అక్రమ నిర్మాణాలకు ఎవరైనా అండగా ఉన్నారనే ధైర్యంతో నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదు. మున్సిపల్ అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభించాలి. అనుమతి తీసుకుని, ఆ తర్వాత ఇష్టానుసారంగా అంతస్తులు పెంచినా చర్యలు తప్పవు" అని బాలకృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కూల్చివేత తప్పదు: ఏసీపీ శ్రీనివాసరావు

టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, భవన నిర్మాణదారులు అనుమతించిన ప్రణాళికను కచ్చితంగా పాటించాలని సూచించారు. "అనుమతి ఒకదానికి తీసుకుని నిర్మాణం మరో విధంగా చేపడితే చర్యలు తప్పవు. అదనపు అంతస్తులు, అనధికార నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధమైన మార్పులను గుర్తించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టేవారికి ఎలాంటి మినహాయింపులు ఉండవు" అని స్పష్టం చేశారు.మల్కాజిగిరి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామనీ అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై నిర్మాణం ప్రారంభ దశ నుంచే నిఘా పెట్టి, అవసరమైన చోట నిర్మాణ పనులను నిలిపివేయడంతో పాటు అనధికార నిర్మాణాలను కూల్చివేస్తామని వెల్లడించారు.అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే యజమానులు, నిర్మాణదారులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా నిర్మాణ స్థలం, అనుమతులు, మంజూరైన ప్రణాళికను పరిశీలించిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.ఈ కూల్చివేతల కార్యక్రమంలో మౌలాలి డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై అవగాహన

- నల్సార్ జంక్షన్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచన

ఉద్యమపోరు, శామీర్‌పేట్, అక్టోబర్ 6 : రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు వాహనదారులు, పాదచారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని శామీర్‌పేట్ డీఐ వై. మహేష్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్లాక్ స్పాట్‌గా గుర్తించిన నల్సార్ జంక్షన్‌లో మంగళవారం 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీఐ వై. మహేష్ మాట్లాడుతూ అజాగ్రత్త, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగానే అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనం నడిపే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్‌ల వద్ద వాహనదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, లేన్ క్రమశిక్షణ, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు.అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నళ్లను తప్పనిసరిగా పాటించాలని, జంక్షన్లు, పాదచారుల క్రాసింగ్‌ల వద్ద వేగాన్ని నియంత్రించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర వాహనాలకు మార్గం కల్పించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని తెలిపారు.అల్వాల్ ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ జి. జనకీరాములు మాట్లాడుతూ హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను బలిగొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు కుటుంబాలను విషాదం నుంచి కాపాడవచ్చని తెలిపారు.నల్సార్ జంక్షన్ వద్ద వాహనదారులు, పాదచారులకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. సురక్షితమైన రోడ్డు ప్రవర్తన ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటించడం ద్వారా 'ప్రమాద రహిత ప్రయాణం-సురక్షిత సమాజం' సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ డీఐ వై. మహేష్, అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ జి. జనకీరాములు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదనపు తరగతి గదులు

- ఏడు గదుల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలి: కలెక్టర్ మను చౌదరి

ఉద్యమపోరు, మేడ్చెల్, అక్టోబర్ 6, : కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాలు, తరగతి గదుల పరిస్థితిని ప్రిన్సిపల్ నాగేంద్రను అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. కళాశాల మొత్తం మూడు ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతోందని ప్రిన్సిపల్ వివరించారు.ప్రస్తుతం కళాశాలలో ఉదయం ఇంటర్మీడియట్ తరగతులు, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల అవసరం ఉందని వివరించారు. మరుగుదొడ్లు, ప్రయోగశాలలు తదితర సౌకర్యాలు ప్రస్తుతం సరిపడా ఉన్నప్పటికీ, అదనంగా ఏడు తరగతి గదులు అవసరమని, వాటిని కళాశాల భవనం పై అంతస్తులో నిర్మించాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలిఅదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి ప్రిన్సిపల్ చేసిన విజ్ఞప్తిపై కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందించారు. నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని, భవన పరిస్థితులను పరిశీలించేందుకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పంపిస్తామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేస్తారని, అనంతరం పూర్తి ప్రతిపాదనలను తనకు సమర్పించాలని సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న వసతులు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదుల నిర్మాణ ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారు డబ్బులు ఖాతాదారులకు ఇవ్వడానికి మీకు ఏమి నొప్పి

- కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సహారా బాధితుల రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య

ఉద్యమపోరు, నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 05 : జమ్మికుంట బ్రాంచ్ సహారా బాధితులతో సమావేశం నిర్వహించడం జరిగింది . సమావేశానికి ముఖ్యఅతిథిగా సహారా బాధితుల మరియు కార్యకర్తల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి బాలయ్య ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి మహిళా విభాగం అధ్యక్షురాలు రజియాబేగం మాట్లాడుతూ దేశంలో 13 కోట్ల సహారా బాధితుల డబ్బులు రాక గత ఆరు సంవత్సరాల క్రితం నుంచి అలుపెరుగని పోరాటం నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన చెవిటివారి ముందు శంకు దినట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. దేశంలో ఇప్పటివరకు 10,000 పైగా ఖాతాదారులు డిపాజిట్ చేసిన డబ్బులు రాక మానసికంగా ఆందోళన చెందుతూ వివిధ రకాల జబ్బులతో చనిపోయారు, బతుకుతెరువు కోసం సహారా ఇండియా సంస్థలో ఏజెంట్లుగా పనిచేసి వారు ఖాతాదారుల డబ్బులు రానందున సూసైడ్ చేసుకొని చనిపోయారు ఎంతోమంది మానసికంగా కృంగిపోయి అనారోగ్య బారిన పడుతున్నారు 2023 సంవత్సరంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారు ఆన్లైన్ పోర్టల్ విధానం తీసుకొచ్చి 40 నెలలు గడిచిన రెండు లక్షల కోట్లకు పైగా కాతదారులకు ఇవ్వాల్సిన సొమ్ము కేవలం 9200 కోట్లు మాత్రమే ఖాతాదారులకు ఇచ్చారు మిగతా డబ్బులు ఖాతాదారులకు అందే వరకు ఇంకా ఎన్ని సంవత్సరాల కాలం పడుతుందో అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది. కాబట్టి పొదుపు చేసుకున్న పేద. మధ్యతరగతి ప్రజలు కూలి నాలి చేసుకొని భవిష్యత్తులో పనికొస్తాయని కొండంత ఆశతో పొదుపు చేస్తే ఆశలన్నీ అడియాశగా మిగిలిపోయాయి పోర్టల్ విధానం రద్దుచేసి నేషనల్ బ్యాంకుల ద్వారా చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు సహారా ఇండియా ఆస్తులన్నీ ఆదాని అంబానీ లాంటి దేశ బడ వ్యాపారవేత్తలకు తక్కువ రేటుకు అప్పగించాలని దురలోచనతో ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ప్రజల పొదుపు చేసుకున్న డబ్బుల్ని తొందరగా ఇప్పించాలని ఏమాత్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సహారా ఇండియా ఆస్తుల్ని యుద్ధ ప్రాతిపదికన వేలం వేసి మార్కెట్ రేట్ కు అనుకూలంగా విక్రయాలు జరిపి 13 కోట్ల పేద మధ్య తరగతి ప్రజలకు పూర్తి డబ్బులు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని వీరు డిమాండ్ చేశారు లేనియెడలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కేంద్ర మంత్రుల్ని ఎంపీల ఇండ్లను ముట్టడిస్తూ వారిని తెలంగాణలో తిరగనియ్యమని హెచ్చరిస్తున్నాం మా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి మరో తెలంగాణ ఉద్యమాన్ని సృష్టిస్తామని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎం రమేష్ జి నరేందర్ మధు బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు

రోబ్ వే కొరకు ఖిల్లా రామాలయ పరిశీలన

- పర్వతమాల పథకం అమలుకు అడుగులు..
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ప్రతిపాదనతో కదిలిన యంత్రాంగం....

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 6 : రాష్ట్రంలోనే చారిత్రక కట్టడమైన ఇందూరు ఖిల్లా రామాలయ అభివృద్ధి కై అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అనేకసార్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు.ఇటీవల కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ,గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధికి పర్వతమాల పథకాన్ని అమలు చేయాలని కోరారు.ప్రధానంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 180 కోట్లతో రోబ్ వే తో పాటు అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడి తో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి అందజేశారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొదటి అడుగు వేశాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు మంగళవారం ఖిల్లా రామాలయాన్ని పరిశీలించారు.దేశంలోనే ప్రముఖ రోబ్ వే కంపెనీ అయిన సీఆర్ఎస్ ప్రతినిధులు ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.మోనో కేబుల్,బై కేబుల్,జీగ్ జాగ్,ట్రై కేబుల్ ఉంటాయని,ఇక్కడి పరిసరాలకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు.ఆర్అండ్ బీ డీఈ మోహన్,రోబ్ వే కంపెనీ ప్రతినిధి తన్మయ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్.. ఎయిర్‌పోర్టులో కలకలం

ఉద్యమపోరు, శంషాబాద్, అక్టోబర్ 06 : శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతా తనిఖీల సందర్భంగా ఓ ప్రయాణికుడి లగేజీలో బుల్లెట్ బయటపడటం కలకలం రేపింది. అబుదాబి వెళ్లేందుకు విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుడి బ్యాగేజీని తనిఖీ చేస్తుండగా భద్రతా సిబ్బందికి బుల్లెట్ కనిపించినట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన అధికారులు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని బుల్లెట్‌కు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. అతడి వద్ద ఆయుధానికి సంబంధించిన అనుమతులు, బుల్లెట్‌ను వెంట తీసుకురావడానికి గల కారణాలపై విచారణ జరిపినట్లు తెలుస్తోంది. తనిఖీల అనంతరం స్వాధీనం చేసుకున్న బుల్లెట్‌తో పాటు ప్రయాణికుడిని తదుపరి విచారణ నిమిత్తం జీఎంఆర్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి బుల్లెట్ ఎక్కడి నుంచి వచ్చింది, ప్రయాణికుడు దానిని ఎందుకు తీసుకువచ్చాడనే అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విమానాశ్రయంలో భద్రతా తనిఖీల సందర్భంగా బుల్లెట్ గుర్తించడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్ర శంకుస్థాపనకు చిన్నజీయర్ స్వామీజీకి మంత్రి తుమ్మల ఆహ్వానం

ఉద్యమపోరు, శంషాబాద్, అక్టోబర్ 06 : ఖమ్మం పట్టణంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రం శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్రిదండి శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామీజీని ఆహ్వానించారు. ఈ మేరకు శంషాబాద్ మండల పరిధిలోని శ్రీరామనగరం జీవా ప్రాంగణంలో స్వామీజీని మంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామీజీకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఖమ్మంలో ఈ నెల 12న నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం వివరాలను స్వామీజీకి వివరించారు. పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని చిన్నజీయర్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. స్వామీజీ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రం నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. స్వామీజీ దివ్యాశీస్సులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం భక్తులందరికీ లభించాలని ఆకాంక్షించారు.

మృతురాలి కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం

ఉద్యమపోరు, ఆమనగల్లు, అక్టోబర్ 6 : ఆమనగల్లు మండలానికి చెందిన లండం ఈదమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈదమ్మ మరణవార్తను స్థానిక బీఆర్ఎస్ నాయకుడు చలిచీమల సతీష్ ద్వారా తెలుసుకున్న చైర్మన్, మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, తక్షణ సహాయం కింద రూ. 10,000/– ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ నగదును స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లండం కృష్ణయ్య, లండం మల్లేష్, లండం కృష్ణ, లండం చింటూ, లండం శివ, లండం రామ్, పసుపుల కృష్ణ, జంతుక కుమార్, కిన్నెర శివ, ఏకుల కార్తీక్, సాంపూర్ గణేష్, జంతుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రోడ్డుపై ప్రయాణం పైల్వాన్ చెరువు రోడ్డు దుస్థితి

- అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 6 : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పైల్వాన్ చెరువు పైన ఉన్న ప్రధాన రహదారి దుస్థితి దారుణంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో నడిరోడ్డుపైనే భారీగా పగుళ్లు ఏర్పడి రహదారి పలుచోట్ల విరిగిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.రోడ్డు మధ్యలో నిలువుగా, అడ్డంగా భారీ పగుళ్లు ఏర్పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించే సమయంలో టైర్లు ఈ పగుళ్లలో ఇరుక్కుపోయి వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో రోడ్డుపై ఏర్పడిన పగుళ్లు వాహనదారులకు కనిపించక చిన్నా పెద్దా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గం గుండా ప్రతిరోజూ అనేక గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండగా, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇదే రహదారిపై ప్రయాణించాల్సి వస్తోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన పైల్వాన్ చెరువు రోడ్డును పరిశీలించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎన్నిక

- జిల్లా కన్వీనర్ బోడ కృష్ణ.
- ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చెయ్యొద్దు
- బాండెడ్ లేబర్ ఎస్సీ ఎస్టీల భూములకు చట్టపరంగా హక్కులు కల్పించాలి
- బాధితులకు వెంటనే రిలీఫ్ నిధులు విడుదల చేయాలి
- దళిత బహుజన శ్రామిక యూనియన్ డిబిఎస్ యు,పిఎఆర్ఎ సంయుక్త సంఘాల తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గండు నరసింహ

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6 : యాచారం మండల కేంద్రంలో మంగళవారం ఎస్సీ ఎస్టీ చట్టాలపై అత్యాచారాల నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదని సిటిజన్ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గండు నరసింహ అన్నారు. యాచారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సి. వి.ఎం.సి మండల కమిటీ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిటిజన్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ జిల్లా కన్వీనర్ బోడ కృష్ణగారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది జిల్లాలో ఇటీవల ఎస్సీ ఎస్టీలపై పలు ఘటనలు చోటు. చేసుకుంటున్నాయని బోడ కృష్ణ అన్నారు ఈరోజు యాచారం మండల కేంద్రంలో సిటిజన్ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ నూతనంగా ఎన్నుకోవడం జరిగింది, నూతనంగా ఎన్నుకోబడిన మండల కన్వీనర్ బోడ. ముత్యాలు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కో కన్వీనర్ మచ్చ జంగయ్య, జోగు అంజయ్య. కంబాల పల్లి,జంగయ్య. కొమ్ము విష్ణు. కొమ్ము మహేష్. బడే కుమార్ తాండ్ర సిరమ్మ చేదురుబావి నరసమ్మ కుంటి గిరికాంత్ ఎన్నికయ్యారు ఈ యొక్క కమిటీ ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ జోగు రమేష్ యాచారం మండల కోఆర్డినేటర్ బడే భాగ్యమ్మ గారు సహకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన " బాండెడ్ లేబర్ " ఎట్టి జంగయ్య. సురేందర్ బోరిగా యాదయ్య సురేష్ తదితర భూ బాధితులు పాల్గొన్నారు.

ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 6 : కాకతీయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 27,28,29 లో జరిగే 109 వ ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ జాతీయ సెమినార్ బ్రోచర్ ను తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరి రావు,రిజిస్ట్రార్ ఆచార్య యం.యాదగిరి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరిరావు మాట్లాడుతూ....ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా జరిగే వర్తమాన మార్పులు,వృద్ధి – అభివృద్ధి సిద్ధాంతాలు,ఆర్థిక సంక్షోభాల నివారణ మార్గాలను ఈ సెమినార్ లో చర్చిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కె.రవీందర్ రెడ్డి,డాక్టర్ నాగరాజు పాత,డాక్టర్ ఏ.పున్నయ్య,డాక్టర్ టి.సంపత్,డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్,డాక్టర్ దత్త హరి లు పాల్గొన్నారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చే అభినందనలు పొందిన చిత్రకారుడు పిచ్చయ్య

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 6, : ఒంగోలు పట్టణ 150 వసంతాల ప్రస్థానం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో జరిగిన చిత్రలేఖన పోటీలలో సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు పల్లం పిచ్చయ్య ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు అందుకున్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభినందనలు అందచేశారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ పోటీలో ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యక్తులు, కట్టడాలు,వారసత్వ సంపద,సంస్కృతి, వివిధ సంఘటనలు ఇతి వృత్తాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో చిత్రలేఖన పోటీలను ఇటీవల నిర్వహించారు. వీటన్నిటి సమ్మేళనంగా పిచ్చయ్య గీసిన చిత్రం ద్వితీయ బహుమతి సాధించి వెంకయ్య నాయుడు ప్రత్యేక ప్రశంశలు పొందింది. సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో పిచ్చయ్య బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను సృజన సాహితీ సమాఖ్య అభినందనలు తెలిపింది.

పెసర పంట కొనుగోలులో ఇబ్బందు పెట్టకండి అధికారులకు విజ్ఞప్తి చేసిన దొండపాటి రమేష్

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 06 : ప్రభుత్వం మార్కెపేడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న పెసర పంట ను రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా రైతు సంఘం బృందం మంగళవారం ఖమ్మం మార్కెట్ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ ను సందర్శించి పెసర పంట రైతుల కలిసి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితమే పెసర పంటను కొంటామని తెలిపిన వెంటనే మార్కెట్ వచ్చాం, కానీ గొనె సంచులు ఏర్పాటు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదంతో రైతు సంఘానికి తెలియ జేశారు. పెసర పంట కొనుగోళ్లు ఎలాంటి కొరిలేకుండా ధాన్యం కాటాలు వేసి రైతులకు అండగా నిలవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, మామిళ్ళపల్లిసుదర్శన్ రెడ్డి, వెన్న భాస్కర్, మాచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేసి, విచారించాలి : ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి డిమాండ్

- ఢిల్లీలో సేవ్ డెమోక్రసీ ఆందోళనలో, తెలంగాణ ఎంపీలతో కలిసి పాల్గొని నినదించిన రామసహాయం

ఉద్యమపోరు, ఖమ్మం, న్యూఢిల్లీ, అక్టోబర్ 06 : ఓటు చోరీకి సహకరించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేసి విచారించాలనే డిమాండ్ తో సేవ్ డెమోక్రసీ పేరుతో ఢిల్లీలో మంగళవారం ఈసీ కార్యాలయానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంకతో పాటు విపక్ష ఎంపీలు ర్యాలీ నిర్వహించగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. మకరద్వార్ నుంచి నిర్వాచన్ సదన్ వరకు ర్యాలీలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా కోరుతూ ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు.ఇండియా కూటమి ఎంపీల ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, ఫారమ్–6, ఫారమ్–7 దరఖాస్తుల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓట్లు దొంగలించిన సీఈసీ, ప్రధానమంత్రి దిగిపోవా ల్సిందేనని డిమాండ్ చేశారు.

ఇండియా కూటమి (సిపియం, సిపిఐ, సిపిఐ యంఎల్ మాస్ లైన్, సిపిఐ యంఎల్ న్యూడెమోక్రసీ, అమ్ఆద్మీ,తెలంగాణ జనసమితి, సిసిఐ) జిల్లా స్థాయి భారీ ర్యాలీకి పిలుపు

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 06 : ఇండియా కూటమి నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ సేవ్ డెమోక్రసీ వీక్, ఓట్ భాచావో, దేశ్ భాచావో కార్యక్రమాల్లో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో 8 న గురువారం ఉదయం 10:00 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్ పి సెంటర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు భారీ ర్యాలీ కలదు అని తెలిపారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాస్వామిక వాదులు,ప్రస్తుత, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, ప్రస్తుత,మాజీ కౌన్సిలర్లు,ప్రస్తుత మాజీ పిఏసి ఎస్ చైర్మన్లు, పాలక మండలి సభ్యులు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ, పట్టణ వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల మండల,గ్రామ అధ్యక్షులు, కమిటీ, ఐ యన్ టి యు సి,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, ఎస్సీ సెల్, ఓబీసీ సెల్, ఎస్టీ సెల్, మైనారిటీ సెల్, కిసాన్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ, సోషల్ మీడియా కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై ర్యాలీలో పాల్గొని కార్యక్రమును విజయవంతం చేయాలని, అదే విధంగా ప్రతి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ,శ్రేణులు అందరు ఉదయం 10:00 గంటలకు ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ వద్దకు అందరూ సమయానికి చేరుకోవాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే: కోరం కనకయ్య

ఉద్యమపోరు, ఇల్లందు, అక్టోబర్ 06 : టేకులపల్లి జూనియర్ కళాశాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువు, విద్యా సౌకర్యాలు మరియు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇల్లందు నియోజకవర్గం నాయకులు కోరం సురేందర్. మండల నాయకులు ఈది. గణేష్, పోసాలు సర్దార్ తదితర నాయకులు పాల్గొన్నారు

కేశంపేట ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోపని భీమయ్య

ఉద్యమపోరు, కేశంపేట, అక్టోబర్ 6 : మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోపని భీమయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారా శ్రీధర్ భీమయ్యకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ,,తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, మండలంలోని ఎస్సీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించి, ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, గ్యార సురేష్, తైదపర్వతాలు, శ్రీనాథ్, అంజయ్య, లింగం, సాయిలు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్లో తల్లిదండ్రుల సమావేశము

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 06 : మంగళవారం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ లో నిర్వహించే అందుల ప్రత్యేక పాఠశాల తల్లిదండ్రుల సమావేశము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ....అంధ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు దివ్యాంగులని అశ్రద్ధ చేయకుండా వారిని జాగ్రత్తగా పెంచి,ఉపయోగకర పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.స్నేహ సొసైటీ యాజమాన్యం పిల్లల క్రమశిక్షణకు వారి అభ్యున్నతికి చాలా కృషి చేస్తున్నదని,తాను చాలా సంస్థల గురించి విన్నాను కానీ ఇంత అంకితభావంతో పనిచేసే సంస్థలు సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తాయని తెలిపారు.స్నేహ సొసైటీలో అంద విద్యార్థులు మంచి ప్రగతిని సాధిస్తున్నారని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య విద్యార్థుల కోసం అందిస్తున్న సేవలను,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందుల ప్రత్యేక పాఠశాలలో ఏర్పాటు చేయవలసిన లోకల్ ప్రాజెక్ట్ కమిటీ యొక్క ఎన్నికలను నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు పని చేస్తుందని తెలిపారు.చైర్మన్ మాల కొండయ్య,వైస్ చైర్మన్ కనకయ్య,టీచర్ కన్వీనర్ వెంకటేశ్,పేరెంట్స్ కమిటీ సభ్యులు అనురాధ,హరి కిరణ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి,మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,విద్యార్థుల తల్లిదండ్రులు,స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు.. పేదింటి సొంత కల

- పేదల ఆర్థిక స్థితిగతుల మెరుగుదలే ప్రభుత్వ లక్ష్యం.....మంత్రి శ్రీధర్‌బాబు

ఉద్యమపోరు, మంథని హైదరాబాద్, అక్టోబర్ 06 : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం గాజులరామారంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి 480 ఇళ్లతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల కోర్ అర్బన్ రీజియన్ (క్యూఆర్) పరిధిలో భూముల ధరలు భారీగా ఉన్నప్పటికీ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత వాటి విలువ రూ.50 లక్షలకు పైగా ఉండే అవకాశం ఉందని, తద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇందిరమ్మ టవర్స్ సముదాయంలో ఆలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాలకు స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. క్యూఆర్ పరిధిలోని కాలుష్య పరిశ్రమలను వెలుపలికి తరలించి స్వచ్ఛమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, వాటిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి,

- నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఉద్యమపోరు, చైతన్యపురి, అక్టోబర్ 6 : జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్లను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఒక కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంతో పాటు, తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేసుకునే అవకాశం పొందుతారని అన్నారు.మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ,ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు ,నాగలక్ష్మి ,శోభా రాణి,జయశ్రీ ,మరియు ట్రైనర్లు అర్చన, శివ బిందు,భానుప్రియ, సునీత,నాయకులు నర్సిరెడ్డి,త్రివేది, రాపోలు సుధాకర్,శివ ప్రకాష్, విశ్వ ప్రేమ్,బుపేష్,లక్ష్మి నారాయణ గౌడ్,కడియం మోహన్ రాజ్,కృష్ణ మూర్తి,ప్రసాద్ సార్,శ్రీనివాస్ యాదవ్, సంతోష్ యాదవ్,చిన్నారి,చిన్న యాదవ్, శ్రీహరి, ప్రభాకర్,రామకృష్ణ, లక్కీ,సాయి ప్రశాంత్,పులి కిరణ్, సాయి,నవీన్, శ్రీధర్,నరేష్, శ్రీనివాస్, గణేష్, హరీష్,విష్ణు, రాజు మరియు ట్రస్ట్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శిక్షణ పొందిన మహిళలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

సంతోష్ పార్థివ దేహానికి నివాళ్ళు

- సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్

ఉద్యమపోరు, మంథని, అక్టోబర్ 06 : మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పంగ సంతోష్ మంగళవారం మరణించగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహాన్ని సందర్శించి మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి వారి జ్ఞాపకాలను, మంచితనాన్ని గుర్తుచేసుకొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. మృతుని కుటుంబానికి రూపాయలు 3000 వేలు ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించితమ ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ గట్టు సత్యనారాయణ గౌడ్, వార్డ్ మెంబర్లు కనుకుట్ల నరేందర్, కడారి లక్ష్మి, బానయ్య, గ్రామ ప్రజలు ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బూట్లు పంపిణీ చేసిన దంపతులు

ఉద్యమపోరు, ఇల్లందు, అక్టోబర్ 6 : టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ MPPS స్కూల్ లో పిల్లలకు దేవ వరపు వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొప్పు రాయి స్కూల్ పిల్లలకు బ్యాగులు నోట్ బుక్స్ మరియు బూట్లు, విరాళంగా ఇస్తుంటారు. తాను పుట్టి పెరిగింది చదువుకుంది కూడా కొప్పురాయి స్కూల్లోనే అలాగే తన తండ్రి దేవవరపు సీతారామయ్య పంతులు కూడా కొప్పురాయి స్కూల్ లోనే ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారు. పుట్టిన ఊరుని కన్న తల్లిదండ్రులని ఎప్పటికీ మరవ కూడదని తన తల్లిదండ్రుల విగ్రహాలను స్కూల్లో ఏర్పాటు చేయడం నాకు ఎంతో గర్వంగా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం భూక్య సుమన్, కుంజ సీతరాములు అలాగే గ్రామస్తులు బొప్పన వెంకట సుబ్బారావు, ఈసాల రవిదొర మరియు ప్రీ ప్రైమరీ టీచర్ సుప్రియ అంజలి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బూట్లు పంపిణీ చేసిన దంపతులు

ఉద్యమపోరు, ఇల్లందు, అక్టోబర్ 6 : టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ MPPS స్కూల్ లో పిల్లలకు దేవవరపు వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొప్పు రాయి స్కూల్ పిల్లలకు బ్యాగులు నోట్ బుక్స్ మరియు బూట్లు, విరాళంగా ఇస్తుంటారు. తాను పుట్టి పెరిగింది చదువుకుంది కూడా కొప్పురాయి స్కూల్లోనే అలాగే తన తండ్రి దేవవరపు సీతారామయ్య పంతులు కూడా కొప్పురాయి స్కూల్ లోనే ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారు. పుట్టిన ఊరుని కన్న తల్లిదండ్రులని ఎప్పటికీ మరవకూడదని తన తల్లిదండ్రుల విగ్రహాలను స్కూల్లో ఏర్పాటు చేయడం నాకు ఎంతో గర్వంగా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం భూక్య సుమన్, కుంజ సీతరాములు అలాగే గ్రామస్తులు బొప్పన వెంకట సుబ్బారావు, ఈసాల రవిదొర మరియు ప్రీ ప్రైమరీ టీచర్ సుప్రియ అంజలి పాల్గొన్నారు.

అలియాబాద్ తైబజార్‌కు బహిరంగ వేలం..

ఉద్యమపోరు, శామీర్ పేట , అక్టోబర్ 6 : అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వారాంతపు మార్కెట్ (తైబజార్) నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అక్టోబర్ 12న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలం కాలపరిమితి 2026 అక్టోబర్ 15 నుంచి 2027 మార్చి 31 వరకు ఉంటుందని తెలిపారు.వేలంలో పాల్గొనే అభ్యర్థులు రూ.50 వేల తిరిగి చెల్లించే డిపాజిట్‌తో పాటు రూ.1,000 దరఖాస్తు రుసుమును డీడీ రూపంలో మున్సిపల్ కమిషనర్, అలియాబాద్ పేరుతో చెల్లించాలి. దరఖాస్తులను అక్టోబర్ 3 నుంచి 9వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. మున్సిపాలిటీకి ఎలాంటి బకాయిలు ఉన్నవారు వేలంలో పాల్గొనేందుకు అర్హులు కాదని స్పష్టం చేశారు.వేలం పాటలో విజేతగా నిలిచిన వ్యక్తి మొత్తం వేలం మొత్తంలో మూడో వంతును 24 గంటల్లోగా చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని ప్రతి నెల మొదటి వారంలో సమాన వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఒప్పంద పత్రం సమర్పించే వరకు వేలం దారుడికి ఎలాంటి హక్కు ఉండదని, ఒప్పంద సమయంలో ఐదు ఖాళీ చెక్కులను మున్సిపల్ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వేలంలో పాల్గొనడానికి అనుమతి లేదన్నారు.నిర్ణీత గడువులో డబ్బులు చెల్లించకపోతే తిరిగి వేలం నిర్వహిస్తామని, రెండో వేలంలో తక్కువ ధర వచ్చినా మొదటి వేలందారుడికి ఎలాంటి హక్కు ఉండదని స్పష్టం చేశారు. మొదటి డిపాజిట్‌ను మున్సిపాలిటీ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. మున్సిపల్ నిర్ణయించిన రేట్లకు మించి మార్కెట్ ఫీజులు వసూలు చేయరాదని, వేలం హక్కును ఇతరులకు బదలాయించేందుకు వీలులేదని పేర్కొన్నారు. ఫీజులు వసూలు చేసే హక్కు తప్ప ఇతర ఎలాంటి హక్కులు వేలందారుడికి ఉండవని కమిషనర్ స్పష్టం చేశారు.

జే.కె. కాలనీ రోడ్డు సమస్యకు త్వరలో పరిష్కారం

- **జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**

ఉద్యమపోరు, నేరేడ్ మెట్, అక్టోబర్ 6 : కాకతీయనగర్ డివిజన్ పరిధిలోని జే.కె. కాలనీలో అధ్వానంగా మారిన సీసీ రోడ్డును తక్షణమే పునర్నిర్మించాలని కోరుతూ వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. జే.కె. కాలనీలో బాక్స్ డ్రెయిన్ పనులు సుమారు ఆరు నెలల క్రితమే పూర్తయినా, రోడ్డు పునరుద్ధరణ జరగక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు దుస్థితికి సంబంధించిన వీడియోను కమిషనర్‌కు అందజేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు పునర్నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను వెంటనే కేటాయించి పనులు ప్రారంభించాలని ఆమె కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సానుకూలంగా స్పందిస్తూ, రోడ్డు పనులకు బడ్జెట్ ఆమోదం చేసినట్లు, త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని తెలిపారు.

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన

- **గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు పాలకవర్గం సభ్యులు**

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6 : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి ప్రాథ మిక వైద్యశాలలో ఉన్న వివిధ వైద్యశాల గదులను పరిశీలించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉప సర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ పాలకవర్గం సభ్యులు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహించే డాక్టర్లు నర్సులు సమయానికి రావటం లేదని గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి రావడంతో ప్రభుత్వ వైద్యశాలను సందర్శిం చడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహించే డాక్టర్లు నర్సులు ఆశ వర్కర్లు సమయానికి ప్రజలకు అందుబాటులో ఉండి మంచి వైద్యం సేవలుఅందించాలి అని అన్నారు.లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు అన్నిరకాల వైద్యపరీక్షలు చేసేలా ప్రభుత్వం అన్నిరకాల వైద్య పరికరాలు అం దుబాటులో ఉంచాలి అన్నిరకాల వైద్య సేవలు చేయాలి అని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఆరుట్ల ప్రాథమిక వైద్యశాలలో సరైన వైద్య పరికరాలు లేక ఎంతోమంది యువకులు సమయానికి వైద్య మంతక గుండెపోటుతో వివిధ కారణాలతో హఠాత్తుగా మరణిస్తున్నారు ఆరు ట్ల గ్రామం చాలా పెద్ద గ్రామం చుట్టుప్రక్కల చాలా గిరిజనతండాలు చాలా ఉన్నాయి ప్రజలు వై ద్యం కోసం ప్రజలు పెద్దఎత్తున ఆరుట్ల ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వస్తారు కానీ ప్రజలు వచ్చేసమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండక పోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు ఆశ్రయిస్తున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి 24 గంటలు డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాగలం దామర భూపాల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,మంకు మమత వినోద్ పంది శేఖర్ అన్నంగళ్ళ జగన్నాధం.లాలగారి మణెమ్మ,మంద మాధవి మోహన్ రెడ్డి ఆరుట్ల ప్రాథ మిక వైద్యశాల సిబ్బంది నర్సులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం మార్కెట్ కమిటీ గిడ్డంగిని పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు,కలెక్టర్

- **అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం**

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 06 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన,పోషకాహారంతో కూడిన అల్పాహారంను అందించేందుకు ప్రభుత్వ భాగస్వామ్యంతో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం నవీపేట మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గిడ్డంగిని మంగళవారం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి లు అధికారులతో కలిసి పరిశీలించారు.సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు గిడ్డంగి భవనం అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని,క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించారు.సుమారు 70వేల మంది విద్యార్థిని విద్యార్థులకు దీని ద్వారా అల్పాహారం అందించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా..వారికి నాణ్యమైన,పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం,హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత,జ్ఞానాత్మక సామర్థ్యం,తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు,సమయపాలన,విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా రోజుకు 70 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే అవకాశం కలుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల బాలబాలికలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ,దోశ,పూరీ,బోండా,సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేయనున్నారని,ఇక్కడి నుండే ఆయా ప్రభుత్వ బడులు,కళాశాలలకు అల్పాహారం సరఫరా అవుతుందని వివరించారు.పాత్రలు శుభ్రం చేసే మిషన్లు,పాల కేంద్రం,ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్,కూరగాయలు కట్ చేసే మిషన్లు,కూరగాయలు కడిగే మిషన్లు,చట్నీ పౌడర్ తయారీ యంత్రాలను వినియోగిస్తూ పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన అల్పాహారం అందిస్తారని అన్నారు.వేల సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో,పరిశుభ్రమైన అల్పాహారం అందించడమే కేంద్రీకృత వంటశాలల ఉద్దేశమని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం అవసరమైన విద్యుత్,నీటి వసతి,రోడ్డు సౌకర్యం వంటి అన్ని సదుపాయాలను సత్వరమే సమకూర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.విద్యార్థుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశం అయినందున అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,అదనపు కలెక్టర్ భుజంగరావు,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,డీఆర్డీఓ సాయన్న,ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్,ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ రాకేష్,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్,నిజామాబాద్ డిసిసి చైర్మన్ నగేష్ రెడ్డి,తహసీల్దార్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారితో తల్లోజు ఆచారి

- **తెలంగాణలో భారతీeయ జనతా పార్టీ (బీజేపీ)ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం**

ఉద్యమపోరు, తలకొండపల్లి, అక్టోబర్ 6 : తెలంగాణలో భారతీeయ జనతా పార్టీ (బీజేపీ)ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేస్తాయని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ సీనియర్ నేత తల్లోజు ఆచారి పేర్కొన్నారు.హైదరాబాద్‌లో ఆయన తెలంగాణ బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై ఇరు నేతలు చర్చించారు.సైద్ధాంతిక నిబద్ధతతో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ, కోట్లాది మంది కార్యకర్తలకు చంద్రశేఖర్ తివారి స్ఫూర్తిగా నిలుస్తున్నారని తల్లోజు ఆచారి కొనియాడారు. తెలంగాణలో సంస్థాగత బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంలో చంద్రశేఖర్ తివారి నాయకత్వం, అనుభవం పార్టీకి ఎంతగానో దోహదపడతాయని ఆకాంక్షించారు. వారి మార్గదర్శకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని తల్లోజు ఆచారి స్పష్టం చేశారు.

Printed, Published and Owned by Bandari Srujana, on behalf of Sri Venkateswara Printing Solutions, Editor - Bandari Sumanth, is responsible for news selection under PRB act
prgi.gov.in RNI.TGTEL/26/A7716, # 19-212/3-3A, Narsampet, Warangal, Telangana, India - 506132, Cell : 7569337969 Email:udyamaporu@gmail.com